ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

8.6.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 11 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Siddipet Circulated to : Telangana







## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

రాహుల్ ఆరోపణలపై ఈసి తీవ్ర స్పందన

ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి

02



## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం



## కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్

# గ్రీన్ సిగ్నల్

## నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం.

రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు

ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం

ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

**నేటి సాక్షి, హైదరాబాద్:** మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు-దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ

మిగతా 2 లో

## తెలంగాణ కేబినెట్‌లో విజయశాంతికి చోటు?

హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం

ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్ పేర్లు

02



## కాళేశ్వరం విచారణకు హాజరవుతా

కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు

కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా

కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందించిన ఘనత మాది

నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా

కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

02




## తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష

రైతు ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే

కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు

కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్ధాల ప్రచారం

మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

కావాలనే ఈటెల కమిషన్ ముందు అబద్ధాలు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ

సుమోటోగా కమిషన్ ముందు హాజరవు తానని వెల్లడి



02

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి

# నిర్ణయం తీసుకోలేదు

ఎపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది

రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు.



02

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి

ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత



## నేటినుంచి రెండ్రోజులు చేపమందు

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు

## వచ్చే ఐదురోజులు వానలేవానలు

### వాతావరణశాఖ చల్లటి కబురు

**నేటి సాక్షి, హైదరాబాద్:** రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్

మిగతా 2 లో






## ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

అంబులెన్స్‌లో మంటలు చెలరేగి దగ్ధం

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు–, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు– చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు– దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు– తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు– తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే



అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు– తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు– తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు– సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

## రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

### ఆదాయం కోసం సర్కార్ ఆమోదం

**నేటి సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు–, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు– చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు–, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు–, ఫ్లాట్లు– కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

### నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి

### ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత

**నేటి సాక్షి, అల్లూరు/భూపాలపల్లి :** తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యవకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## వచ్చే ఐదురోజులు వానలేవానలు

మొదటి పేజీ తరువాయి

వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ–రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు– సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

### రాహుల్ ఆరోపణలపై ఈసి తీవ్ర స్పందన

### ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి

**న్యూఢిల్లీ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ పక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగబోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

### నా మాటలకు కట్టుబడి ఉన్నా

#### ఈసికి మరోమారు రాహుల్ సమాధానం



**న్యూఢిల్లీ :** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ రాహుల్ గాంధీ శనివారం నాడు సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన ఆరోపణలు నిరాధారమని ఎన్నికల కమిషన్ కొట్టిపారేసింది. ఈసీ స్పందించిన కొద్దిసేపటికే తిరిగి రాహుల్ స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కీలక డేటాను బహిరంగం చేయాలని ఈసీని డిమాండ్ చేశారు. తీవ్రమైన అంశాలపై ఎగవేత ధోరణిలో ఈసీ స్పందించిందని, కమిషన్ తన విశ్వసనీయతను పునరుద్ధరించుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

### తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ–ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

## తెలంగాణ కేబినెట్‌లో విజయశాంతికి చోటు?

### హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం

### ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు

**నేటి సాక్షి, హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిధ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినేట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదనీ, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది.

## మాకూ కేబినేట్‌లో చోటివ్వండి

### సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

**నేటి సాక్షి, హైదరాబాద్:** మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 8 జూన్ 2025 హైదరాబాద్



# కాళేశ్వరం విచారణకు హాజరవుతా

- కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు
- కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా
- కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందించిన ఘనత మాది
- నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది
- విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా
- మాజీమంత్రి హరీష్ రావు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**నేటి సాక్షి, హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్డీఎస్ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపిణీ పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలో పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ వచ్చుడలాంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ-ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ-ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీ-ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీ-ఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు- కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో త-÷-టటె-డు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు- ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు- పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు- మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

- కావాలనే ఈటెల కమిషన్ ముందు అబద్ధాలు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ
- సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి



**నేటి సాక్షి, హైదరాబాద్:** కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబం ధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచి తంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు. తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ-.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ- అదని తుమ్మల క్లారిటీ- ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ- వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ- ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు. కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది
- రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు




**నేటి సాక్షి, హైదరాబాద్:** బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## నేటినుంచి రెండ్రోజులు పాటు చేప మందు

### నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు

**నేటి సాక్షి, హైదరాబాద్:** బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు- చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు- పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు- మత్యశాఖ అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష

- రైతు ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే
- కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు
- కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్ధాల ప్రచారం
- మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నేటి సాక్షి, హైదరాబాద్:** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది

చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-క్కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు- చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.

## ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

### అంబులెన్స్‌లో మంటలు చెలరేగి దగ్ధం

**నేటి సాక్షి, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు- ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలతో పాటు- కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

## ఉద్యోగ,ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి



**కడప :** దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.



# ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి!

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణంచాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్ధతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# బంగారం ధరల దోబూచులాట

## స్వల్పంగా తగ్గిన ధరలు



**న్యూఢిల్లీ :** బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కానరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,700 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,07,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 10,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,07,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.




## భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి !

**తిరుమల :** భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామందికి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. మున్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

# అవాస్తవాలు ప్రచారంలో ముందున్న రాహుల్

## మహారాష్ట్ర ఎన్నికలపై వ్యాఖ్యలు దుర్మార్గం... మండిపడ్డ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్



**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో ఆయనపై భాజపా తీవ్ర విమర్శలు చేస్తోంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాహుల్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాష్ట్ర ఓటర్లను అవమానించారని,. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. క్షేత్రస్థాయిలోని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు. తాను ఏం మాట్లాడుతున్నారో అతడికైనా అర్థం అవుతోందా..అని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారం మానుకోకపోతే ఆయన పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. వారి తీరు ఇలాగే కొనసాగితే ఎప్పటికీ గెలవలేరు. ఈ విషయాన్ని రాహుల్ అర్థం చేసుకోవాలి. ఇకనైనా మేలుకోండి అంటూ హెచ్చరించారు. గతంలో ఆయన చేసిన అసత్య ప్రచారంపై స్పందించిన ఎన్నికల కమిషన్ సాక్ష్యాధారాలతో అవన్నీ అసత్యాలని నిరూపించింది. గత ఎన్నికల ఓటర్ల జాబితాను తాజాగా విడుదల చేసింది. అసత్యాలు మాని ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేయండని ఫడణవీస్ సూచించారు. కాగా.. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్ద కష్టం కాదని.. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిదని వ్యాఖ్యానించారు. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు.. కానీ అలాంటి విజయం వ్యవస్థలను దెబ్బతీస్తుందని రాహుల్ అన్నారు. మహారాష్ట్ర వలే బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కానుందని విమర్శించారు. దీనిపై స్పందించిన భాజపా రాహుల్‌కు కౌంటర్ ఇచ్చింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం 8 జూన్ 2025 హైదరాబాద్




# ఖరీఫ్ యజ్ఞం!

- తనకింకా 'యాసంగి' గిట్టుబాటు సొమ్ము ఇంటికి చేరక ముందే..
- లోకానికి అన్నం పెట్టే 'పనిలో' తలమునకలు
- పాత అప్పులు తీరక ముందే..కొత్త అప్పుల కోసం మొదలైన వేట
- కాలం కలిసి రాకపోతదాని.. మొగులుకు మొఖంబెట్టి..నేల తల్లితో ముచ్చట పెడుతున్న అన్నదాత•





మొన్నటి కోతల నాటి చెమట ఇంకా ఆరనేలేదు.! కొనుగోళ్లు సరిగాలేక కల్లాల్లోనే నిలిచిపోయిన వరి ధాన్యం.. అకాల వర్షాలకు తడుస్తూ కన్నీరు పెట్టిస్తూనే ఉంది.!! తుఫాన్ వానలు మురిపించినా..అసలైన సమయంలో వానలు కురుస్తయో లేదో అనుమానంగానే ఉంది.! ఎరువులు.. విత్తనాల కొరత వెక్కిరిస్తూనే ఉంది.. మొన్న అమ్మిన వడ్ల పైసలు ఇంకా చేతికి రానేలేదు.. అప్పులోల్లు..బ్యాంకులోల్లు..ఎరువుల దుకాణపోల్లు పాత బాకీలు తీర్చమంటూ తెల్లాలెవ్వంగనే ఇంటిచుట్టూ తిరుగుతనే ఉన్నరు.!! కొత్త అప్పులు పుట్టేది అనుమానంగానే ఉంది. అయినా..అన్నదాత తన 'భూ-పోరాటం' ఆపలేదు.! లోకానికి కూడుపెట్టే బాధ్యతను వీడలేదు.!! అందుకే 'మండుటెండ'లో సైతం నేల తల్లిని ఖరీఫ్ కోసం సిద్ధం చేసే పనిలో పడ్డాడు.. ఎంతైనా అన్నదాతా..నీకు.. హ్యాట్సాస్..!!

- రాధారపు నర్సయ్య (నేటి సాక్షి, కోరుట్ల)







## ఇందిరమ్మ ఇంటి పత్రాల పంపిణీ



**నేటి సాక్షి, తాండూర్:** తాండూర్ మండలం పోచంపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి పత్రాలను అందజేశారు. అలాగే పోడు భూముల సమస్యల కోసం రెవెన్యూ అధికారులతో మాట్లాడి చర్చించారు. అనంతరం నర్సాపూర్‌లో రోడ్డు నిర్మాణం గురించి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, పోచంపల్లి మాజీ వార్డ్ మెంబర్ బానేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోయపల్లిలో బడిబాట

**నేటి సాక్షి, తాండూర్:** బోయపల్లి గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ తీసి, ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాల గురించి వివరిస్తూ నినదించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లేశం మాట్లాడుతూ 10వ తేదీ వరకు బడిబాట నిర్వహిస్తారని, ఇందులో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించడం, బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి



**నేటి సాక్షి, కౌటల:** మండలంలోని కన్నెపల్లి గ్రామంలో పేక ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు శనివారం పోలీసులు వేర్వేరు ప్రదేశాల్లో దాడులు చేసి, 19 మందిని పట్టుకున్నట్లు ఎస్సై గుంపుల విజయ్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.12 వేల నగదు, 3 ఫోన్లను స్వాధీనం చేసుకున్నారన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడవద్దని సూచించారు,. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## మెడికల్‌ఎక్విప్‌మెంట్‌ఏజెన్సీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**నేటి సాక్షి, మంచిర్యాల:** తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ప్రధాన పర్యవేక్షణ అధికారి పరిధిలోని లక్సెట్టిపేట సామాజిక ఆసుపత్రిలో మెడికల్ ఎక్విప్‌మెంట్ సమకూర్చేందుకు డీపీసీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకుడు డాక్టర్ఎం కోటేశ్వర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు జిల్లా అధికారిక వెబ్ సైట్ https://mancherial.telangana.gov.inలో ఉన్నాయని, ఆసక్తి, అర్హత గల ఏజెన్సీల ప్రతినిధులు ఈ నెల 13వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-24లో గల జిల్లా ప్రధాన ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



**నేటి సాక్షి, మందమర్రి:** మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారి కే మైత్రేయ బంధు బదిలీపై వెళు తున్నందున ఏరియా జీఎం దేవేందర్ శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లులో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జీఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలం నుంచి వేరొక స్థలానికి బదిలీపై వెళ్లడం అనివార్యమన్నారు. మైత్రే బంధు మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజినీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, పర్చేస్ అధికారి బాబు, డీవైపీఎం సత్య బోస్, సీనియర్ పీవో ప్రశాంత్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ ధన్వాడ మండలాల్లోని వివిధ గ్రామాలలో బక్రీద్ పండగ వేడుకలను ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో శనివారం తొమ్మిదిన్నర గంటలకు గ్రామాలలోని ఈదిగాలా వద్దకు ముస్లింలు చేరుకొని ప్రత్యేక నమస్ కార్యక్రమాలను నిర్వహించారు. నమాజుల అనంతరం బక్రీద్ పండగల శుభాకాంక్షలను తెలుపుకున్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని మరికల్ ధన్వాడ ఈద్గాల వద్ద మరికల్ ధన్వాడ ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తులను ఏర్పాటు చేశారు.



## ధన్వాడలో బడిబాట కార్యక్రమం



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల శనివారం బడిబాట కార్యక్రమాన్ని జిహెచ్ఎం అండ్ ఎంఈఓ ఎం.గాయత్రి ల మరియు ఉపాధ్యాయ బృందం ఇంటింటి కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థినీలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు. శైలజ . స్రవంతి. సురేఖ .వందన. అనంతసేనా .నారాయణ చారి .రాఘవేందర్ .పాల్గొనడం జరిగింది.

## ఈదుగాల వద్ద పోలీస్ బందోబస్తు

పరిశీలించిన పేట డిఎస్పి



**నేటి సాక్షి, నారాయణపేట:** బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది. నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు.

## హమాలీలకు కొత్త రేట్లు ఖరారు


అంగీకరించిన వ్యాపారులు



**నేటి సాక్షి,నారాయణపేట:** నారాయణ పేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గత 15 రోజులుగా హమాలీల కొత్త రేట్లు పెంచాలంటూ వ్యాపారస్తులకు డిమాండ్ నోటీసులను ఇవ్వడం జరిగింది. శనివారం వ్యాపారస్తుల హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో జోరుగా చర్చలు కొనసాగించడం జరిగింది. ఈ చర్చల కార్యక్రమానికి ఏఐటీయూ సీ పేట జిల్లా పి వెంకటేష్ అద్వారంలో హమాలీల కొత్త రేకులకు వ్యాపారిస్తులు అంగీకరించడం జరిగింది. గతంలో ధన్వాడ మండల కేంద్రంలో ఒక్క సంచికి గాను నాలుగు రూపాయలు ఉండగా, ప్రస్తుతం చర్చల్లో విజయం సాధించడంతో ఇరువురి మధ్యల ఏడు రూపాయలను అంగీకరించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వీరభద్రయ్య, నరేష్ గౌడ్, వీరేష్, హమాలి యూనియన్ అధ్యక్షులు నీరటి భాను ప్రకాష్,కార్యదర్శి నీలి కథలప్ప, సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి రాములు, సహాయక కార్యదర్శి బాలస్వామి, ముఖ్య సలహాదారులు వలికే కురుమూర్తి, కోశాధికారి గోపి, బాల నరసింహ, సూరి, మల్లేష్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బక్రీద్ పండగ శుభాకాంక్షలు

**నేటి సాక్షి, నారాయణపేట:** పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో స్థానిక ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విఘ్నేష్, సూర్యప్రకాష్ రెడ్డి, నారాయణ రెడ్డి, బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శివరాములు,ఖుర్షీద్ సాబ్,అరాఫత్, సలీం తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

ఈద్గాల వద్ద నమాజ్ నిర్వహించిన ముస్లీంలు


**నేటి సాక్షి, ఎండపల్లి:** ముస్లీంలు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ ఒకటి. పవిత్ర త్యాగానికి ప్రతిరూపమైన ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ దైవ ప్రసన్నం కోసం చేసిన మహెూన్నత త్యాగంను స్మరించుకుంటూ నిర్వహించుకునే బక్రీద్ పండుగను ముస్లీంలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా ముస్లీం సోదరులు ఉదయాన్నే స్నానమాచరించి నూతన దుస్తులు ధరించి గుల్లకోట, శాఖాపూర్, అంబారిపేట, జగదేవ్ పేట, పాతగూడూర్ గ్రామాల్లోని ప్రార్ధన స్థలాలైన ఈద్గాల వద్దకు పెద్దఎత్తున చేరుకుని ఈద్ నమాజ్ లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు పవిత్ర ఖురాన్ గ్రంథంను అనుసరించి త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవత్వం వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ విశిష్టతని, ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో జీవనం కోనసాగించాలని బోధనలు పాఠనం చేశారు. అనంతరం పలుచోట్ల ఖుర్బానీ పేరిట పొట్టేలు, మేక పోతులను బలి ఇచ్చి మాసంను పేదలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉమ్మడి మండల కో–



ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, మహ్మద్ సలీం, ఇమామ్, సదర్ సాహెబ్, ముస్లీం మత పెద్దలు ఫకీరోద్దిన్, రఫీ, తాజ్, అనీఫ్, అల్లీ సాబ్, నసిరుద్దీన్, అబ్దుల్లా, హఫీజ్, రహీం, సయ్యద్ హైదర్, సాదుల్లా, ముస్తఫా, అప్సర్, నసర్, నసీర్, ఆసీఫ్, రషీద్, జానీ, ముబారక్, పాషా, హుస్సేన్, దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1982–1983 సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం మరికల్ మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయత సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పనిచేసిన సుందరయ్య శర్మ, రఘుపతి రెడ్డి, బుచ్చన్న ఉపాధ్యాయులకు విద్యార్థుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాటి జరిగిన విశేషాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు శాలువాలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ గౌడ్, పి నారాయణ, గోపాల్ రెడ్డి, రాములు, బసవ కుమార్ నరేందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి శివకుమార్ వెంకటరెడ్డి మాధవరెడ్డి హరిప్రసాద్, ప్రసాద్, లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జి ప్రకాష్, ఉమారాణి, రాధ, జగదీశ్వర్, కే ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించండి




- గుజ్జు పరిశ్రమలను తెరిపించండి
- తోతాపురిని కొనుగోలు చేయించండి
- మామిడి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడండి
- జిల్లా అధికారులకు సూచించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- ఏపీ సీఎంకు కృతజ్ఞతలు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** చిత్తూరు మామిడి రైతుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు జిల్లా యంత్రాంగానికి ఓ ప్రకటనలో సూచించారు. గుజ్జు పరిశ్రమలను తెరిపించి, మామిడి రైతుల నుంచి తోతాపురిని కొనుగోలు చేయించి, వారికి నష్టం వాటిల్లకుండా చూడాలని జిల్లా అధికారులకు తెలియజేశారు. తోతాపురి మామిడి టన్నుకు రూ.. 12 వేల రూపాయలు ప్రకటించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి ఎంపీ దగ్గుమళ్ళ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తోతాపురి మామిడికి మద్దతు ధరను 12 వేల రూపాయలగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. శనివారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని కొనియాడారు. ప్రభుత్వ ఆశయాన్ని అధికారులు పసిగట్టి, పక్వానికి వచ్చిన మామిడికాయలను మాత్రమే ప్రాసెసింగ్ కంపెనీలకు పంపించే అంశం పై మామిడి రైతులకు అవగాహన కల్పించడంలో హార్టికల్చర్, అగ్రికల్చర్, అసిస్టెంట్లు, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని ఏఏ గుజ్జు పరిశ్రమలు పనిచేస్తున్నాయనే రోజు వారి వివరాలను డిస్ప్లే చేయించాలని.., కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ కు దిగుమతి అయ్యే మామిడి రవాణాను రాష్ట్ర సరిహద్దుల వద్ద నిఘా ఏర్పాటు చేసి, నియంత్రించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. అదే సమయంలో ప్రాసెసింగ్ కంపెనీల వద్ద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, మామిడి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. అంతేకాకుండా మామిడి రైతుల నుంచి గుజ్జు పరిశ్రమలు తోతాపురిని కొనుగోలు చేయించడంతోపాటు, ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం.., మామిడి రైతులకు మద్దతు ధరను ఇప్పించే బాధ్యతను అధికారులు తీసుకోవాలని తెలిపారు. అప్పుడే మామిడి రైతులకు మేలు చేసిన వారి అవుతామని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు.

# యూకేకు చేరుకున్న టీమిండియా

ఇంగ్లండ్‌తో జరిగే 5 వన్డేల సిరీస్ కోసం శనివారం టీమిండియా యూకేకు చేరుకుంది. తొలి మ్యాచ్ జూన్ 20న లీడ్స్‌లో జరగనుంది. రెండు నెలల పాటు ఈ సిరీస్ కొనసాగనుంది. సిరీస్? కోసం శుక్రవారం రాత్రి ముంబయి నుంచి భారత ప్లేయర్లు యూకేకు బయలుదేరారు. ఆటగాళ్లు యూకేకు చేరుకున్న వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ సిరీస్? 2025-27 ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో జరగనుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా భారీలోకి దిగుతోంది. టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఇద్దరు దిగ్గజాలు లేకుండా తొలిసారి టీమిండియా టెస్ట్ సిరిస్ ఆడబోతోంది. దీంతో యువ ఆటగాళ్లు ఎలా ఆడతారో అన్న ఉత్కంఠ క్రికెట్ అభిమానుల్లో నెలకొంది. అయితే రోహిత్, కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం తమ ఇష్టమైన ప్లేయర్ లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.

## సిరీస్ షెడ్యూల్ ఇవే!

**మొదటి టెస్ట్ - జూన్ 20, వేదిక హెడింగ్లీ, లీడ్స్**
**రెండో టెస్ట్ - జూలై 2-6, వేదిక ఎడ్జ్‌బస్టన్, బర్మింగ్‌హామ్**
**మూడో టెస్ట్ - జూలై 10-14, వేదిక లార్డ్స్, లండన్**
**నాలుగో టెస్ట్ - జూలై 23-27, వేదిక ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్**
**ఐదో టెస్ట్ - జూలై 31- ఆగస్ట్ 4 వేదిక కెన్నింగ్టన్ ఓవల్, లండన్**









# మరోసారి సత్తా చాటిన జ్యోతి యర్రాజీ

## గోల్డ్ మెడల్ సాధించిన తెలుగు తేజం

తెలుగు తేజం, భారత హర్డిల్ క్వీన్ జ్యోతి యర్రాజీ మరోసారి సత్తా చాటింది. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్-2025లో బంగారు పతకం సాధించింది. శనివారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో జ్యోతి 12.99 సెకన్లలో రేసును పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. చివరి రెండు హర్డిల్స్ వరకు వెనుకంజలో ఉన్న జ్యోతి యర్రాజీ రెప్పపాటు సమయంలో అందరినీ దాటుకుంటూ వచ్చి విజేతగా నిలిచింది. ప్రస్తుతం జ్యోతి యర్రాజీ రేసుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బంగారు పతకం సాధించిన జ్యోతి యర్రాజీకి తెలుగు రాష్ట్రాల ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. జ్యోతితో పాటు పూజ, తేజస్ శిర్సే, అబ్దుల్లా అబూబాకర్ బంగారు పతకాలు సాధించారు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ రేసును తేజస్ శిర్సే 13.52 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇది అతని కెరీర్ బెస్ట్ టైమింగ్ కావడం విశేషం. పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ తన మూడో ప్రయత్నంలో 16.21 మీటర్లు దూకి బంగారు పతకం గెలిచాడు. మహిళల 1500 మీటర్ల రన్నింగ్ ఈవెంట్‌లో పూజ 4:11.65 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో నాలుగు బంగారు పతకాలు చేరాయి. ఈ మెడల్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. జ్యోతి యర్రాజీ సూపర్ ఫామ్‌లో ఉంది. ఇటీవల సౌత్‌కొరియా వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ జ్యోతి యర్రాజీ గోల్డ్ మెడల్ సాధించింది. ఈ టోర్నీలో 100 మీటర్ల హర్డిల్స్‌ను జ్యోతి యర్రాజీ 12.96 సెకన్లలోనే పూర్తి చేసింది. కేరళ వేదికగా ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ 2025 పోటీల్లోనూ జ్యోతి యర్రాజీ బంగారు పతకం సాధించింది. ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన నేషనల్ గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌తో పాటు 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు గెలిచింది.


# శ్రేయస్ అయ్యర్‌కు జాక్‌పాట్!

ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓడినా.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఉన్నతాధికారులు ఫిదా అయినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో టీమిండియా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ పేరును కూడా పరిశీలించాలని బీసీసీఐ అధికారులు చర్చించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతి త్వరలోనే శ్రేయస్ అయ్యర్‌కు టెస్ట్ టీమ్‌లో కూడా చోటు దక్కుతుందని, భవిష్యత్తులో మూడు ఫార్మాట్లలో టీమిండియా కెప్టెన్‌గా అతను వ్యవహరించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాను నడిపించే సత్తా ఉందని అభిప్రాయపడ్డారు. ఐపీఎల్‌లో మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన ఏకైక సారథి శ్రేయస్ అయ్యర్. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పాటు కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌ను అయ్యర్ ఫైనల్ చేర్చాడు. కేకేఆర్‌కు టైటిల్ కూడా అందించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలం ముంగిట కేకేఆర్‌ను అయ్యర్ వదిలేయడంతో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కెప్టెన్‌గా అవకాశం ఇచ్చింది. రికీ పాంటింగ్ పర్యవేక్షణలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. ఐదుగురు అనామక ఆటగాళ్లతో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. దురదృష్టవశాత్తు ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌లో విఫలమవ్వడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. అయినా ఆఖరి బంతి వరకు ఆ జట్టు పోరాడి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫైనల్లోనూ అయ్యర్ కెప్టెన్సీ అందర్నీ ఆకట్టుకుంది. ముఖ్యంగా జోష్‌లో ఉన్న ఆర్‌సీబీ బ్యాటర్లను కట్టడి చేసిన విధానం అందరికీ నచ్చింది. ఈ క్రమంలోనే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీపై జోరుగా చర్చ సాగుతోంది. ఇంగ్లండ్ పర్యటనలో శుభ్‌మన్ గిల్ తేలిపోతే.. అయ్యర్‌కు అవకాశం దక్కనుంది. ప్రస్తుతం భారత్.. మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్లను నియమించింది. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్, వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్ట్‌ల్లో శుభ్‌మన్ గిల్ భారత జట్టును నడిపిస్తున్నారు. వాస్తవానికి భారత్ జట్టు మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్ల విధానానికి వ్యతిరేకంగా ఉంటుంది. రోహిత్ శర్మ పూర్తిగా రిటైర్మెంట్ ప్రకటించకపోవడంతో వేర్వేరు కెప్టెన్లను నియమించింది. భవిష్యత్తులో ఒక్కడే మూడు ఫార్మాట్లను నడిపించే ఛాన్స్ ఉంది. అది శ్రేయస్ అయ్యర్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే అయ్యర్.. తన కెప్టెన్సీతో యువ ఆటగాళ్లను ఆకట్టుకుంటున్నాడు. ప్లేయర్ల కెప్టెన్‌గా ప్రశంసలు అందుకున్నాడు.



# ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే నాకెంతో గౌరవం

## ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కు డుమ్మా కొట్టడంపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్ మనసులోని మాటలను బయట పెట్టాడు. తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. గతనెల రెండో వారంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో వారం రోజులపాటు ఐపీఎల్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వారం తర్వాత అంటే మే 18 నుంచి ఐపీఎల్ స్టార్ట్ కాగా, చాలామంది విదేశీ ప్లేయర్లు తాము ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయా జట్ల ట్రైనింగ్ సెషన్లకి చేరుకున్నారు. అయితే కొంతమంది విదేశీ ప్లేయర్లు మాత్రం బ్రేక్ తర్వాత ఇండియాకు రాలేదు. తమ స్వదేశంలోనే ఉండిపోయారు. అలాంటి వారిలో ఆస్ట్రేలియాకు చెందిన స్టార్క్ తోపాటు జాక్ ఫ్రేజర్ మెక్ గర్క్ తదితరులు ఉన్నారు. తాజాగా ఐపీఎల్ రీ స్టార్ట్ కు తను రాకపోవడం వెనకాల కారణాన్ని స్టార్క్ బయట పెట్టాడు. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఉండటంతో తన మనసు రెడ్ బాల్ పైకి మళ్ళిందని, అందుకే ఇండియాకు తిరిగి రాలేదని చెప్పుకొచ్చాడు. లాస్ట్ ఎడిషన్ ఫైనల్లో భారత్ ను ఓడించిన ఆసీస్.. ఈసారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. ఇక ఐపీఎల్ రీ స్టార్ట్ తర్వాత తను తిరిగి రాకపోవడానికి కట్టుబడి ఉన్నానని స్టార్క్ తెలిపాడు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సరైన సమచారం లేకుండా తిరిగి రావడం కరెక్టు కాదని భావించినట్లు వెల్లడించాడు. ఇప్పటికీ దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నాడు. మరోవైపు ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఈనెల 11 నుంచి లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. అయితే ఆసీస్ జట్టులోనే జోష్ హేజిల్ వుడ్ మాత్రం ఐపీఎల్ రీ స్టార్ట్ అయ్యాక తిరిగి వచ్చాడు. తను ప్రాతినిథ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మెయిడిన్ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఐపీఎల్ రీస్టార్ట్ కు రాకపోవడం, టోర్నీ నుంచి తప్పుకోవడం లాంటిది కాదని స్టార్క్ అన్నాడు. తననెంతో ఆదరించిన ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే తనకెంతో గౌరవమని చెప్పాడు. అయితే కొంతమంది ప్లేయర్ ఐపీఎల్ యాక్షన్ లో ఎంపికయ్యాక, టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకున్నారని, తాను అలాంటి వాడిని కాదని చెప్పుకొచ్చాడు. అయితే ఈ విషయాన్ని ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ హేరీ బ్రూక్ ను ఉద్దేశించే అన్నట్లు పలువురు భావిస్తున్నారు. తను గత రెండేళ్లుగా ఐపీఎల్ యాక్షన్ లో పేరు నమోదు చేసుకుని, వేలంలో అమ్ముడు పోయాక, టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దీంతో అతనిపై ఈసారి బీసీసీఐ కొరడా ఝుళిపించి, నిషేధం కూడా విధించింది. అయితే తను బ్రూక్ మాదిరిగా చేయలేదని స్టార్క్ సంజాయిషీ ఇచ్చాడు. ఇక ఐపీఎల్లో ఆడిన మ్యాచ్ ల మేరకే డబ్బులు వస్తాయని సమాచారం. దీంతో స్టార్క్ కు తన రెమ్యునరేషన్ లో ఆ మేరకు కోత పడుతుందని తెలుస్తోంది. దీంతో తనకు లభించిన దానితోనే సంతృప్తి పడతానని స్టార్క్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చాడు.

# ఫైనల్‌కు చేరిన అల్కరాజ్

స్పెయిన్ యువ టెన్నిస్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ 2025 ఫ్రెంచ్ ఓపెన్ (రోలాండ్ గ్యారోస్) ఫైనల్‌కు చేరాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో అతడు ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీపై విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్ నాటకీయంగా ముగిసింది %-% ముసెట్టీ గాయం కారణంగా మధ్యలోనే ఆటను వదిలివేశాడు.

స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ 2025 ఫైనల్‌కు ప్రవేశించాడు. ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. చివరి వరకు పోరాడిన ముసెట్టి గాయం కారణంగా వైదలొగడంతో కార్లోస్ అల్‌కరాజ్‌ను విజేతగా ప్రకటించారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ మొదటి సెట్‌లో వెనుకంజలో ఉన్నాడు. మొదటి సెట్‌లో మాత్రం మూసెట్టీ చూలా దూకుడుగా ఆడాడు. రెండో సెట్‌లో మాత్రం అల్కకరాజ్ పుంజుకొని విజయం సాధించాడు. ఈ సెట్ హోరాహోరీగా సాగింది. తగ్గేదేలే అన్నట్టు ఇరువురు వీరోచితంగా పోరాడారు. ఆట ఆడుతున్న ముసెట్టి, అల్కరాజ్ ఊపిరి తీసుకోకుండా పోరాడుతుంటే చూసే ప్రేక్షకులు కూడా ఊపిరి బిగబట్టి చూశారు. మ్యాచ్ టై-బ్రేక్‌లో అల్కరాజ్ సెట్‌ను గెలుచుకున్నాడు. మూడో సెట్‌లో స్పెయిన్ ఆటగాడు పూర్తి ఆధిపత్యం చూపించాడు. 6-0తో సెట్ గెలుచుకున్నాడు. నాల్గో సెట్‌లో కూడా 2-0తో అల్కరాజ్ ఆధిక్యంలో ఉన్నారు. ఇంతలో ముసెట్టీకి గాయమైంది. ఆయన ఎడమ తొడ కండరాల పట్టేశాయి. మూడో సెట్ సమయంలో కూడా కాస్త ఇబ్బంది పడ్డాడు. అయినా ఆటను కంటిన్యూ చేశాడు. నాల్గో సెట్‌లో మాత్రం ఆ పోరాటాన్ని కంటిన్యూ చేయలేకపోయాడు. గాయం బాధ ఎక్కువైనందున ఆట నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించాడు. ఈ విజయం స్పందించిన అల్కరాజ్ తాను సంతృప్తిగా లేనని చెప్పాడు. ముసెట్టీ అలా వైదొలగడం బాధగా ఉందన్నాడు. ఎప్పుడైనా పోరాడి గెలిస్తేనే కిక్ ఉంటుందని చెప్పుకొచ్చాడు. ఇలా ప్రత్యర్థి గాయం కారణంగా వైదొలగి మనం గెలిస్తే అది ధర్మబద్ధమైన గెలుపు కాదని అభిప్రాయపడ్డాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న అల్కరాజ్ జానిక్ సిన్నర్ లేదా నోవాక్ జొకోవిచ్‌తో తలపడబోతున్నాడు. తమ సెమీఫైనల్ మ్యాచ్ వాళ్లిద్దరు ఆడనున్నారు. అందుకే ఈ మ్యాచ్ తాను చూస్తానని అన్నాడు అల్కరాజ్. అత్యుత్తమ మ్యాచ్‌లలో ఒకటి అవుతుందని అభిప్రాయపడ్డాడు. అందులో వాళ్లిద్దరి టెక్నిక్ ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. 2025 నాటికి కార్లోస్ అల్కరాజ్ నికర ఆస్తులు సుమారు 350 కోట్ల రూపాయలకుపైగా ఉంటాయని ఫోర్బ్స్ సహా అంతర్జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి. కార్లోస్ అల్కరాజ్ ప్రపంచంలోనే అత్యంత సంపన్న టెన్నిస్ క్రీడాకారుడిగా సీఈవో టుడే 2025 లెక్కల చెబుతున్నాయి. పే చెక్ ఇండియా నివేదిక ప్రకారం అతని ఏడాది సంపాదన 38 కోట్లుపైమాటే అంటున్నారు. ప్రైజ్ మనీ ప్రకారం టోర్నమెంట్ల ద్వారా $38 మిలియన్‌కు సంపాదించినట్టు తెలుస్తోంది. ఇవి కాకుండా వివిధ బ్రాండ్లకు అంబాజిడర్‌గా ఉన్నందున ఎండోర్స్‌మెంట్ డీల్ ద్వారా కూడా సంపాదన భారీగానే ఉంటుంది. ఇతను ప్రజల్లో ఒకసారి కనిపించేందుకు ఏడు నుంచి 15 కోట్ల రూపాయలు వరకు ఛార్జ్ చేస్తాడట. అల్కరాజ్ వద్ద మొత్తం నాలుగు లెటెస్ట్ ఫీచర్డ్ కార్లు ఉన్నాయి. అధునాతన టెక్ ఫీచర్లు ఉన్న బీఎండబ్ల్యూ 1 సిరీస్ లగ్జరీ, స్పోర్టీ ఎస్‌యూవీ ఉంది. హై-ఎండ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ బీఎండబ్ల్యూ iX1 కలిగి ఉన్నాడు. వింబుల్డన్ 2023 తర్వాత సెల్ఫ్ రివార్డ్‌గా బీఎండబ్ల్యూ M4 కొనుగోలు చేశాడు. స్టైలిష్, ఎలక్ట్రిక్ కారు మినీ కూపర్ ఎస్‌ఈ లిమిటెడ్ ఎడిషన్ కారు కూడా ఉంది.



# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...






## కంటికి కపడని యుద్ధం చేస్తున్న త్రిష, నయన్



థగ్ లైఫ్ సినిమాతో శ్రుతిహాసన్ మాత్రమే కాదు, త్రిష అండ్ నయన్ కూడా యమాగా ట్రెండ్ అవుతున్నారు. శ్రుతి పాట పాడారు, ఆ పాట గురించి మాట్లాడారు కాబట్టి ట్రెండింగ్ ఓకే. త్రిష అందులో యాక్ట్ చేశారు కాబట్టి ఓకే. మరి నయనతార ప్రస్తావన ఎందుకొచ్చినట్టు.. కమాన్ లెట్స్ వాచ్... థగ్ లైఫ్‌లో త్రిష షుగర్ బేబీ అంటూ స్టెప్పులేసిన తీరు చూసి, వింటేజ్ పొన్ను ఈజ్ బ్యాక్ అని అనుకున్నారు. ఎలాగూ గుడ్ బ్యాడ్ అగ్లీ హిట్ మీదున్నారు కదా... థగ్ లైఫ్ కూడా ఆ సక్సెస్ స్ట్రీక్‌ని కంటిన్యూ చేస్తుందని భావించారు జనాలు. కాకపోతే అనుకున్నదొకటి అయ్యిందొకటి. థగ్ లైఫ్‌లో త్రిష రోల్ మీద ట్రోల్ స్టార్ట్ అయింది. కొన్ని సన్నివేశాల్లో త్రిష హద్దు మీద అందాల ప్రదర్శన చేశారనే టాక్ వైరల్ అవుతోంది. అంతే కాదు, ఈ సినిమాలో త్రిష రోల్ తీసేసినా కథా పరంగా పెద్దగా వచ్చే నష్టం ఏమీ లేదనే మాటలూ వినిపిస్తున్నాయి. మణిరత్నం థగ్ లైఫ్ కథ చెప్పగానే... కేరక్టర్ పేలవంగా ఉందని అర్థం చేసుకున్నారు కాబట్టే, ఈ సినిమా నుంచి నయనతార తప్పుకున్నారని అంటున్నారు నెటిజన్లు. సినిమా నుంచి క్విట్ అయి మంచి పని చేశారంటూ నయన్‌కి థాంక్స్ చెప్పుకుంటున్నారు ఫ్యాన్స్. ఒకప్పుడు నయన్‌కీ, త్రిషకీ మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనేది. కానీ ఇప్పుడు ఇద్దరూ ఫ్రెండ్లీగానే ఉంటున్నారు. వారిద్దరు కలిసి పోయినా, ఫ్యాన్స్ లో మాత్రం ఇంకా ఐకమత్యం రాలేదనే విషయం.. ఇప్పుడు త్రిషను నెగటివ్‌గా ట్రోల్ చేయడాన్ని బట్టి అర్థం అవుతోందంటున్నారు క్రిటిక్స్.

# అక్కడ ట్యాటు తొలగించిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగానూ సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకుంది సామ్.. ఇప్పుడు నిర్మాతగా మారింది. ఇటీవలే శుభం అనే సినిమా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన సమంత.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించారు. సమంత అందానికి, నటనకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. సమంత తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ నటిస్తూ మెప్పిస్తుంది. సిటాడెల్ అనే సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సామ్ గతంలో ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించి మెప్పించింది. ఈ సిరీస్ తో హిందీ ఆడియన్స్ కు దగ్గరయిన సామ్ ఇప్పుడు. సిటాడెల్ సిరీస్ తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సిరీస్ ఓటీటీలోఅదరగొడుతోంది. నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్‌లో ఉంది ఈ సిరీస్. త్వరలోనే సమంత హీరోయిన్ గా ను బిజీ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సమంతకు సంబంధించిన ఓ వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోలో సమంత మెడ పై టాటూ కనిపించకపోవడంతో నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత టాటూ కనిపించకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమంత టాటూ తొలగించిందని కొంతమంది. లేదు మేకప్ తో కవర్ చేసిందని మరికొంతమంది అంటున్నారు. సమంత మెడపై వైఎమ్‌సి అనే టాటూ ఉంటుంది. తన మొదటి సినిమా ఏమాయ చేసావె గుర్తుగా ఆ టాటూ వేయించుకుంది సమంత. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో నాగ చైతన్య హీరోగా నటించాడు. అయితే ఈ వైఎమ్‌సి టాటూ గురించి పలు ఇంటర్వ్యూల్లోనూ చెప్పింది సమంత. ఇప్పుడు టాటూ కనిపించక పోవడంతో నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు. ఇక సామ్ సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ లో రక్త్ బ్రహ్మండ్ అనే సిరీస్ లో నటిస్తుంది. ఈ సిరీస్ కు రాజ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే మా ఇంటి బంగారం అనే సినిమాలోనూ నటిస్తున్నారు సామ్.





## కోలీవుడ్‌లో నెంబర్‌వన్‌గా మమిత బైజు

కొత్త సినిమాల టాపిక్ వచ్చిన్ ప్రతిసారీ క్రేజ్ ఉన్న హీరోయిన్లను గురించి మాట్లాడుకోవడం అలవాటు. ఇప్పుడు మమిత బైజు గురించి కూడా కోలీవుడ్‌లో అలాంటి టాపిక్కే నడుస్తోంది. ఫోర్త్ కమింగ్ స్టార్ హీరోల సినిమాల్లో నాయికగా మమిత పేరే స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. ప్రేమలు సినిమాతో పాపులారిటీ సంపాదించుకున్నారు మమిత బైజు. తెలుగులో వరుస సినిమాలతో హల్‌చల్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయనే టాక్ అప్పట్లో బాగా నడిచింది. బట్, సర్‌ప్రైజింగ్గా ఆమె కోలీవుడ్‌కే పరిమితమయ్యారు. ప్రస్తుతం విజయ్‌తో జననాయగన్ సినిమా చేస్తున్నారు మమిత. ఇటు తెలుగు ప్రొడక్షన్ హౌస్‌కి కూడా సైన్ చేశారు ఈ బ్యూటీ. ప్రదీప్ రంగనాథన్ నెక్స్ట్ సినిమాలో నాయికగా నటిస్తున్నారు మమిత బైజు. ఈ సినిమా ఓపెనింగ్ ఆ మధ్య జరిగింది. నెక్స్ట్ సూర్య సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు మమిత. పళని మురుగన్ ఆలయాన్ని దర్శించి పనులు మొదలుపెట్టేసింది టీమ్. సూర్య పక్కన ప్రేమలు బ్యూటీని ఎప్పుడెప్పుడు చూస్తామా అని వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. వీటన్నిటికీ తోడు ధనుష్‌తోనూ త్వరలో మమిత జోడీ కట్టనున్నారనే టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఇప్పుడు వినిపిస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ థియేటర్లకు వచ్చి సక్సెస్ అయితే, నెక్స్ట్ నెంబర్ వన్ హీరోయిన్ రేసుకి మమిత టఫ్ పోటీ ఇవ్వడానికి రెడీగా ఉన్నట్టే మరి.

# సినిమాకు విచిత్రమైన టైటిల్





కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్టు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరీ జగన్నాథ్‌కి చాలా అవసరం. ఈ సినిమాపైనే పూరీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం తేడా కొట్టి బెడిసి కొట్టినా కూడా పూరి జగన్నాథ్ కెరీర్ అంధకారంలో పడడం ఖాయం. అందుకే ఈ మూవీని ఒళ్లు దగ్గర పెట్టుకొని చిత్రీకరించనున్నాడు. పూరి జగన్నాథ్ తనదైన శైలిలో, ఓ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తుంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కు తగ్గట్టుగా ఆయన పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, ఇప్పటికే నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయినట్టు తెలుస్తుంది. తొలి షెడ్యూల్‌లో విజయ్ సేతుపతితో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొననున్నారు. ఈ సినిమాలో కన్నడ నటుడు దునియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్' అనే టైటిల్ ముందుగా అనుకున్నారు..ఇప్పుడు 'భవతీ భిక్షాందేహి' అనే టైటిల్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. మూవీ టైటిల్ చూస్తుంటే బిచ్చగాడు మూవీ తరహాలో ఈ మూవీ ఉంటుందా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## విదేశీల్లో గాయనికి చేదుఅనుభవం

విదేశీ పర్యటనలో ఉన్న ప్రముఖ భారతీయ గాయనికి షాకింగ్ అనుభవం ఎదురైంది. ఆమె కారుపై దుండగులు దాడి చేశారు. అద్దాలను ధ్వంసం చేసి అందులోని విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఈ విషయాన్ని ఆ గాయని స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన ప్రముఖ సింగర్ సునందా శర్మ.. లండన్ వెళ్లారు. అక్కడ పార్కింగ్ స్థలంలో ఆమె ఖరీదైన జాగ్వార్ కారుపై దుండగులు దాడి చేశారు. అద్దాలు ధ్వంసం చేసి అందులోని ఖరీదైన హ్యాండ్ బ్యాగ్‌లు, సూట్ కేస్ దోచుకెళ్లారు. పని ముగించుకొని కారు వద్దకు వచ్చిన సునంద అక్కడ పరిస్థితి చూసి ఒక్కసారిగా షాకైంది. ఈ మేరకు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసింది. తాను కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఇష్టపడి కొనుక్కున్న రెండు లూయిస్ విట్టన్ బ్యాగులు, ఒక సూట్‌కేస్, మరో హ్యాండ్ బ్యాగ్‌ను దుండగులు దోచుకెళ్లినట్లు తెలిపింది. 'అవి నాకు ఎంతో ఇష్టమైనవి.. అన్నీ పోయాయి' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. కాగా, సునంద.. 'జాట్ యమ్లా', 'జానీ తేరా నా', 'పాగల్ నహీ హోనా', 'చోర్రీ చోర్రీ' వంటి పాటలు పాడి మంచి గుర్తింపు తెచ్చుకుంది.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
7 జూన్ 2025


# ప్రతిపేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తాం

## పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నేటిసాక్షి, నర్సంపేట:** ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేటలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు, గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దాదాపు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్, 21వ వార్డు వార్డు ఇంచార్జ్ కొంకిస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో ఘనంగా బక్రీద్ పండుగ

## శుభాకాంక్షలు తెలిపిన రాజకీయం పార్టీల నాయకులు



**నేటి సాక్షి,నారాయణపేట:** నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో ఈరోజు దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు పవిత్రమైన బక్రీద్ పండుగను గ్రామంలోని ముస్లిం సోదరులు మత పెద్దలు యువకులు గ్రామంలోని తిరుమలాపూర్ చౌరస్తా నుండి ఈద్గా దగ్గరికి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఈద్గా నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు చేరుకొని అక్కడ వివిధ పార్టీల రాజకీయ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.హన్మేశ ..రాము మాజీ సర్పంచ్. వెంకట్ రాములు గౌడ్ మాజీ సర్పంచ్. కెంచ్ శీను మాజీ ఎంపిటిసి. మాజీ ఎంపిటిసి కాశీనాథ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ రావు. బొలు రాము. గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబర్ యాదగిరి. టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీ మల్లేష్. కావాలి వెంకటేష్ ముదిరాజ్. ముస్లిం మత పెద్దలు హా-జీమలంగ్.%దీ% యూసుఫ్ జమీరుద్దీన్ పీర్ మైనుద్దీన్ మౌలాలి మైబు సలీం సాజిద్ సాబీర్ ఇస్మాయిల్ మత పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఐకి అంత అత్యుత్సాహం ఎందుకండీ?

- వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలనే టార్గెట్ చేస్తారా..?
- టీడీపీ నేతలకు కొమ్ము కాయడానికే ఇక్కడకి వచ్చారా..?
- అది నిజమైతే ఖాకీ చొక్కా కాకుండా పసుపు చొక్కా వేసుకోండి
- తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందుపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** 'సీఐ గారు.. మీకు అంత అత్యుత్సాహం ఎందుకండీ.. పసుపు పార్టీ బ్యానర్లు మీ కంటికి కనపడలేదా? మీరు ఏమైనా ఆ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారా? పోలీసు శాఖలో పని చేస్తున్నారా? ఈ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో నెంబర్ వన్ సీఐగా కావాలని తపన పడుతున్నారా? అందుకే వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా పెట్టుకున్నారా? టీడీపీ నేతలు ఎవ్వరు పేరు చెడితే వారిపై కేసులు పెడతారు.. కళ్ల ముందే టీడీపీ గుండాలు రెచ్చిపోతుంటే అమాయకపు ప్రజలపై లాఠీ చార్జి చేస్తారు.. అలాంటపుడు ఖాకీ చొక్కా కాకుండా పసుపు చొక్కా వేసుకోండి.. మీరు చేస్తున్న అరాచకానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. గుర్తుంచుకోండి..' అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రగిరి డీఎస్పీ కార్యాలయంలో శనివారం బాధితులతో కలసి సీఐ చిన్నగోవిందు, లింగేశ్వరనగర్ పంచాయతీలో గొడవలకు కారణమైన వారిపై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ప్రసాద్ కు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీ సర్పంచ్ ముసుకు కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా తన ఇంటి వద్ద శుక్ర వారం రాత్రి జన్మదిన వేడుకలు జరుపుకుంటుండగా స్థానిక టీడీపీ మహిళా నేత హేమలత, ఆమె కుమారుడు చిట్టిలు సర్పంచ్ ఆయన ప్లెక్సీలను చించివేశారు. దీంతో తమ ప్లెక్సీలు ఎందుకు చింపుతున్నారని అడిగిన సర్పంచ్ కోటేశ్వరరావుతో పాటు అతని భార్య ముని పుష్పలపై దాడి చేశారు. దీంతో ఇరువర్గాల మద్యన వివాదం చోటు చేసుకుందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫిర్యాదు చేసిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా పల్లెల్లో ఏదైనా గొడవ జరిగితే పోలీసులు అక్కడకు వెళ్లి ఇరువర్గాలకు నచ్చజెప్పి వివాదం తీవ్రతరం కాకుండా శాంతియుత పద్దతిలో అణచివేస్తారని, తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు మాత్రం అసలు గొడవ ఏమిటి..? ఎవ్వరు ఎవ్వరిపైకి దాడి చేశారు..? గొడవలకు గల కారణాలు ఏమిటి..? అన్న ప్రాథమిక సమాచారం తీసుకోక సర్పంచ్ ఇంటికి బర్తడే పార్టీకి వచ్చిన గ్రామస్తుల అందరిపై లాఠీ చార్జి చేయడం, అక్కడ టీడీపీ ప్లెక్సీలు అలాగే వుండగా, వైఎస్ఆర్‌సీపీ ప్లెక్సీలను బలవంతంగా తాను సీఐ అన్న విషయం మరచి ఆయనే చించివేయడం, తన సిబ్బంది చేత చించి వేయించడం వంటి పనులు చేశారన్నారు. అలా చేయడం పోలీసులకు తగదని, ఖాకీ చొక్కా వేసుకుని అలాంటి పనులు చేయడం కంటే పసుపు చొక్కా వేసుకుని చేస్తే బాగుంటుందన్నారు. గతంలో కూడా వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి టీడీపీ వాళ్లపై ఫిర్యాదులు తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త ఒకరు ఏదో పోస్టు పెట్టారని ఎమ్మెల్యే నాని ఒత్తిడి చేయడంతో అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్‌కు పంపించారన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలనే టార్గెట్‌గా పెట్టుకుని వేదింపులకు దిగుతున్న ఆ సీఐపై న్యాయ పోరాటం చేస్తామని, అంతకంటే ముందు ఆయన పైఅధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తమ ఫిర్యాదుపై డీఎస్పీ ఏలాంటి చర్యలు తీసుకోకుంటే త్వరలో ఎస్పీని కలుస్తామని, ఆపై న్యాయస్థానంలో ప్రయివేటు కేసులు పెడతామన్నారు. లింగేశ్వరనగర్ పంచాయతీలో తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు చేసిన అరాచకం వీడియోలను కోర్టు ముందు పెట్టి ఖచ్చితంగా ఆయనపై కేసు నమోదయ్యేలా చూస్తామని, అంతకంటే ముందుగా తమ పార్టీ సర్పంచ్ ప్లెక్సీలు చించివేసి గొడవకు కారకులైన వారందరిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

# ముస్లింల ప్రార్థనలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం మండల పెద్దపులి నాగారం గ్రామంలో.. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ పాల్గొని గ్రామ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి ప్రత్యేకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన మతాల మధ్య ఐక్యత బక్రీద్ పర్వదినా ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని కృతుంగ బ్లాంకెట్ హాల్ ఆత్మీయ పలకరింపులతో, శాంతి సౌభ్రాతృత్వాల కలయికతో పులకరించి పోయింది. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కేవలం సంబరాలకే పరిమితం కాలేదు. విభిన్న సంస్కృతులు, మతాల మధ్య ఐక్యత ఎంత గొప్పగా ఉంటుందో చాటి చెప్పింది. మానవతా విలువలను మరింత పెంపొందించేలా స్ఫూర్తినిచ్చింది. శాంతి, ఐక్యత, మానవతా విలువలను , ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ముబారక్ లాంటి కార్యక్రమాలు ఎంతో సఖ్యతను స్నేహాన్ని పెంచుతాయని ఆయన అన్నారు..

# పలువురికి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పరామర్శ



**నేటి సాక్షి, మేడిపెల్లి (దుమాల అనిల్):** మేడిపల్లి మాజీ సర్పంచ్, బీజేవైఎం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం మహేందర్ రెడ్డి శనివారం పలువురిని పరామర్శించారు. ఇటీవల ప్రమాదానికి గురైన మేడిపల్లి గ్రామానికి చెందిన ఓరగంటి నరేందర్, మేడిపల్లికి చెందిన ఆర్మూర్ గంగారాం మరణించగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కొత్తూరీ రాజుకు బైక్ యాక్సిడెంట్ జరగగా విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బాపురపు అజయ్, తోపారపు భీమేష్. దుమాల హరీష్. సుధవేణి అక్షయ్ తదితరులు ఉన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు దుర్గం వైష్ణవి ఎంపిక



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి):** పైడిమడగు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి దుర్గం వైష్ణవి ప్రతి సంవత్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో అర్హత సాధించి 48000 స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయినట్లు పాఠశాల హెచ్ఎం చిరుమల్ల ఆనంద్ శనివారం తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాల్గొని గ్రామానికి, మండలానికి మరియు జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్, డిజిటల్ క్లాసెస్, స్కాలర్షిప్ లను గ్రామస్తులు వినియోగించుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్కాలర్షిప్ గ్రహీత దుర్గం వైష్ణవి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్ కాసోజి లక్ష్మి, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు అభినందించారు. ఇట్టి స్కాలర్షిప్ ను సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.

# కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు



**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొరెంకల యాదయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా, శనివారం పార్థివ దేహానికి మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సరికొండ జగన్ బొక్క భూపాల్ రెడ్డి, ఎండీ అఫ్జల్,కత్తుల వెంకటేష్, ఢిల్లీ కృష్ణ ,సుధాకర్ రజినీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఈద్గాని సందర్శించిన హనుమకొండ సిపి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసీపీ నర్సింహా రావు, ఇన్స్ స్పెక్టర్ సతీష్, సీతారెడ్డి వున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...


# మోడీకి మోకరిల్లుతున్న బాబు, పవన్

## కేంద్రం నుండి పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఎందుకు నిధులు తీసుకురావడం లేదు

## సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** కేంద్ర ప్రభుత్వం తో కలిసి ప్రయాణం చేస్తున్న చంద్రబాబు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఎందుకు నిధులు తీసుకురావడం లేదు అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం పై దృష్టి పెట్టకుండా కొత్త ప్రాజెక్టులు తెరపైకి తీసుకురావడం లో అంతర్యం ఏమిటో తెలియజేయాలి అన్నారు. సిపిఐ తిరుపతి జిల్లా సమితి సమావేశం శనివారం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కె నారాయణ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలు ఇంత వరకు పరిష్కారం చేయలేదు అన్నారు. ప్రాజెక్టుల లో కమిషన్ ల కోసం ఆశపడి బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారు అన్నారు.ప్రాజెక్టుల విషయంలో సిపిఐ వ్యతిరేకం కాదు అన్నారు. ఐతే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టులు రాజకీయ లబ్ధి కోసం ముందుకు తీసుకువస్తున్నారు అన్నారు. మోదీ మార్కులు కొట్టేందుకు కమ్యూనిస్టులను చంద్ర బాబు విమర్శిస్తున్నారు అన్నారు. దేశంలో మోడీ అమిత్ షా లు నక్సల్స్ ఉద్యమాన్ని అణిచి వేస్తామని ఆంధ్రప్రదేశ్లో నక్సల్స్ ని అంతం చేస్తామని, ఉగ్రవాదుల్ని అంతం చేశామని ప్రకటించిన మోడీ బీహార్ లో ఎన్నికల ప్రచార లో ఉగ్రవాదుల అంతం జరుగుతూ ఉంది అనే మాట మార్చి దేశ ప్రజలను మోసం చేస్తున్నారని నక్సల్స్ అంతం చేయడం ఎవరికి సాధ్యం కాదన్నారు. మావోయిస్టు నేత నంబాల కేశవరావు ఎన్కౌంటర్ తర్వాత 32 దేశాలలో మావోయిస్టు పార్టీకి అనుకూలంగా నిరసన ప్రతిఘటనలు జరిగాయని నక్సలైట్ సిద్ధాంతం అంతర్జాతీయంగా ఉన్నదన్న విషయాన్ని అమిత్ షా గుర్తుంచుకోవాలని అన్నారు. బాబు, పవన్ ఇద్దరు మోడీ భజన చేస్తూ ఆయనకు మోకరిల్లుతున్నారు అని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో అలాగే జాతీయ మహాసభలు చండీగఢ్ లో జరుగబోతున్నాయి అన్నారు. ఈ మహాసభలు జయప్రదం చేయాలి అని కోరారు. సమావేశానికి ముందుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఈ మధ్యకాలంలో మృతి చెందిన నంబాల కేశవరావు తో పాటు మావోయిస్టులకు, రైతు సంఘాల నాయకులు కు మృతులకు సంతాపాన్ని ప్రకటించి సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి మురళి పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సాగు భూములే కావాలా?

## ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి, చేవెళ్ల (చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధి మొయినాబాద్ మున్సిపాలిటీలో ఎనికెపల్లి పరిధిలోని 99.14 ఎకరాల సాగు భూములను ప్రభుత్వం గోశాల ఏర్పాటుకు స్వాధీనం చేసుకుంటున్నందుకు నిరసనగా "పేద రైతులకు మద్దతుగా" భూమిని కోల్పోయిన పేద రైతులు, బిఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సందర్శించి బాధిత రైతులకు భరోసా కల్పించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి రైతులతో కలిసి నలుమూల పంటపొలాలను పరిశీలించి వారి నుంచి పూర్తి వివరాలు తెలుసుకొని భూమి కోల్పోతున్న రైతులకు భరోసగా ప్రభుత్వంపై భూ పోరాటం చేద్దామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 17 నెలలుగా రాష్ట్రంలోనే వివిధ నియోజకవర్గంలో,.. ముఖ్యముగా మహేశ్వరం లోని కందుకూరు ఘటన, కొడంగల్లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు ఎనికెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. భూమిని కోల్పోతున్న రైతులుకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని చెప్పడం జరిగినది,. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ ఫోలింగ్ విషయంలో గవర్నమెంట్ అని కాలంలో వచ్చిందని తెలిపారు,..రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవటం అన్యాయమని అధికారులకు నిలదీశారు . ఈ ప్రభుత్వం నిజంగా భూమిని పులింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్టప్రకారం చేయాలని కోరుతూ, మొయినాబాదులో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి అని తెలిపారు.. మరియు ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్జి మంత్రి గారితో మాట్లాడుతాను,.. అని తెలియజేస్తూ, మనకు చివరిగా న్యాయపోరాటం ఉంది కాబట్టి న్యాయపోరాటం చేద్దామని అన్నారు. ఏ నాయకుడైనా పిలిచి సమోసాలు నీళ్లు చాయి ఇచ్చి సల్లగా చేస్తే చల్ల కావద్దు గట్టిగా ఉండండి మీకు అండగా మేమున్నాము మా బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని వాళ్ళకి భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో వేలాదిగా భూమి కోల్పోయిన రైతులు వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మండల వ్యాప్తంగా చెందిన 109 మంది లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతంలో మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లలో అన్యాయం

## ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ



**నేటిసాక్షి/మంగపేట** ములుగు జిల్లా మంగపేట మండలం గోదావరి ముంపు ప్రాంతమైన పోదుమూరు ఎస్సి మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు లిస్ట్ లో మాదిగల పేర్లు ఒక్కరివి కూడా లేవు ఏ విదంగా ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ లో ఎందుకు సెలక్ట్ చేయలేదు ప్రతి కులానికి ఏడు లేదా ఎనిమిది మందికి ఇచ్చారు రిజర్వేషన్ కోట ప్రకారం మాదిగ వాళ్లకు కూడా ఎనిమిది ఇండ్లు ఇవ్వాలి కదా ఎందుకు ఇవ్వడం లేదు ఎన్నికలలో మాదిగలు ఓట్లు వేయలేదా మాదిగలు డప్పులు కొట్టడానికి జెండాలు మోయడానికేనా పరిమితం ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇవ్వమని చెపుతుంటే మండలం లో డబ్బులు ఉన్నవారికి పార్టీలో తిరుగుతున్న చుట్టాల వారికీ మాత్రమే వర్తింప చేస్తున్నారు మండల నాయకులు దేనికి ఆశించి ఇలా చేస్తున్నారో తెలియదు కానీ పేదలకు మాత్రం ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదు ప్రభుత్వం ఇచ్చే పథకాలు మొదటి ప్రాధాన్యత పేద వారికీ అందాలి కానీ ఆలా జరగడం లేదు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లమీద ప్రత్యేకమైన శ్రద్ధా తీసుకొని పేద వారిని ఇండ్లు లేని వారిని గుర్తించి ఇవ్వాలి లేకుంటే రాబోయే ఎన్నికలలో ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెపుతాం 25 గ్రామ పంచాయతీ లలో మాదిగలు 18 గ్రామ పంచాయతీ లలో ఉన్నారు వాటిలో ప్రతి వాడాలో రెండు ఇండ్లు ఇచ్చారు మాదిగలు తలుసుకుంటే ప్రభుత్వలను గద్దె దింపగలరు గద్దెను ఎక్కించగలరు రాబోయే ఎన్నికలలో మాదిగలను ఓట్లు వేయండి అని ఎలా మొఖం పెట్టుకొని అడగడానికి వస్తారు మాదిగలకు ఇంత అన్యాయం జరిగిన మండల కాంగ్రెస్ నాయకులు నోరు ఇప్పడంలేదు ఈ విషయంలో వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల సురేష్ మాదిగ లంజపెల్లి పున్నారావు మాదిగ లంజపెల్లి సారయ్య మాదిగ ఆదినారాయణ మాదిగ బాబు వెంకటేష్ ఇసంపెల్లి కృష్ణ సంధ్య రాములమ్మ వీరమ్మ వసంత పూస ఎల్లమ్మ తదితరులు పాలుగోన్నారు.

# వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్ ఘన స్వాగతం



**నేటి సాక్షి, నర్సంపేట:** మెరికా పర్యటనలో భాగంగా సియాటిల్లోని డబ్ల్యూ ఏటీఏడబ్ల్యూ ఏటీజి రెండు తెలంగాణా సంస్థలు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మంత్రులు గుటకండ్ల జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డికి బీఆర్ఎస్ ప్రతినిధులకు సియాటిల్, వాషింగ్టన్కు ఘన స్వాగతం పలికారు.

# మాదిగలు అభివృద్ధి చెందాలి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హాల్ మాదిగల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కరీంనగర్ జిల్లా పరిశీలకులు పీసీసీ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్, జన్ను పరంజ్యోతి, గంగారపు అమృత రావు, డా. పేరామాండ్ల రామకృష్ణ, డా. శ్రవణ్, తో పాటు కుల పెద్దలు అన్ని విభాగాల నాయకులు మాదిగ సోదరి సోదరిమనులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**నేటి సాక్షి నరసింహులపేట(భూక్యా రవినాయక్):** నర్సింహులపేట మండలం జగ్గుతండా గ్రామ శివారు కొత్తతండాలో పురుగుల మందు తాగి గుమ్మడవెల్లి బొందయ్య మృతి .పెద్దనాగారం గ్రామానికి చెందిన బొందయ్య గత కొంత కాలంగా కొత్త తండాలో నివాసముంటున్నాడు. ఆరోగ్యం బాగాలేక మనస్థాపానికి గురై కలుపు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి పెద్ద కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు

# వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** పర్వతగిరి మండల పరిధి లోని రోళ్ళకల్లు సాధ్య తండా నందు కె ఆర్ నాగరాజు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు బానోతు అనిల్ నాయక్ – ఉషరాణి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిల్స్ కాలనీ సీఐగా బొల్లం రమేష్



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** వరంగల్ నగరం లోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా బొల్లం రమేష్ ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ను మర్యాద పూర్వక కలిశారు. అనంతరం మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్లో ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

## భూభారతి ద్వారా రైతుల భూసమస్యలు పరిష్కరించాలి




నేటిసాక్షి, నల్లగొండ : రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు పాలడుగు నాగార్జునఅధ్యక్షత వ్యవహరించగా, ముగింపు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావస్తుందని, ఇప్పటికే రెండు సీజన్లు ముగిసాయని, ఈ వానకాలం సీజన్తో మూడు సీజన్లు అవుతాయని చెప్పారు. ఇప్పటివరకు రైతు భరోసా విడుదల చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని పంటలను సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పెట్టుబడి కోసం అందించే రైతు భరోసాను వెంటనే అందించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. మూడు సీజన్లకు కలుపుకొని ఒకటేసారి నిధులు విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ ఉన్న రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి అందరికి రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని నకిలీ విత్తనాలను పురుగుల మందులను అరికట్టాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నకిలీలను అరికట్టాలన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, గారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాసం, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివించండి

నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్) : మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్ ప్రచారం చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వం నియమించిన టీచర్లతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించినట్లయితే.. పెద్దపులి నాగారం హైస్కూల్ ఎంతో ముందుకు కొనసాగే అవకాశాలుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క నాయకులు కూడా ప్రైవేటు పాఠశాలలు బంద్ పెట్టి, ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే.. అన్ని విధాలుగా ప్రభుత్వమే అన్ని సహకారాలు అందజేస్తుందన్నారు. నాయకుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎంతో ఆదర్శ నియంగా మారుతుందని తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ... ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ తో



పాటు టీచర్స్ బృందం మరియు ప్రాథమిక పాఠశాల బృందం ఏకమై పెద్దపులి నాగారం గ్రామంలో.. ప్రతి ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు ఎక్కడ ఏ స్కూల్లో చదువుతున్నారు విద్యార్థులతో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

నేటి సాక్షి, గద్వాల్ (రమేష్): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు వద్ద గల ఈద్గాలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలో జడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని పేర్కొన్నారు. త్యాగానికి,సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ,ఆయా మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు



## ఈనెల 13న స్పాట్ కౌన్సిలింగ్

నేటి సాక్షి, జిన్నారం: గిరిజన గురుకుల కళాశాలలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 13న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ వెంకటనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిన్నారంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 13న ఉదయం 10 గంటల వరకు గురుకుల కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కేవలం ఎస్టీ విద్యార్థులకు మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి



నేటి సాక్షి, జిన్నారం: ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి సూచించారు. గుమ్మడిదల గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తగిన మౌలిక వసతులను కల్పించేందుకు తమ ట్రస్ట్ ముందుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గొల్లపల్లిలో వసుంధర గ్రామైక్య సంఘం

# వీవోఏ అక్రమాలు

**అధికారులు స్పందించి న్యాయం చేయాలంటున్న మహిళా సంఘాలు**





నేటి సాక్షి, నల్లబెల్లి: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గొల్లపల్లి వసుందర గ్రామైఖ్య సంఘం నూతన పాలకర్గం ఎన్నిక కోసం శనివారం మహాసభసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం ప్రగతి నివేదిక, ఆర్థిక లావాదేవిలపై చర్చిస్తుండగా సంఘంలో అవినితి అక్రమాలపై సభ్యులు నిలదీశారు. జరిగిన ఉదంతం కాస్త చిలికి చిలికి గాలివానల బయటకు వస్తుంది. ఇదే క్రమంలో 27 మహిళ సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా వివో ఏ. గాదం మహిపాల్ తన ఇష్టానుసారంగా పై అధికారుల అండదండలతో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని సభ్యులు రోదిస్తు సభలో ఆరోపించారు. నిరక్షరాశ్యులమైన మీము కాయకష్టం చేసి రూపాయిరూపాయి కూడగట్టి సంఘంలో పొదుపు చేస్తే సంబంధిత వీవోఏ, పై స్థాయి అధికారులు మా యొక్క డబ్బులు ఇష్టానుసారంగా లెక్కలు చూపిస్తూ సభ్యులను మోసం చేశారని తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా వివో ఏ. మహిపాల్ సంఘాల నిర్వహణ రికార్డులను తన వద్దనే ఉంచుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని సభ్యులు మండిపడ్డారు. ఈ తప్పుల తడకను ఎవ్వరైన ప్రశ్నిస్తే బెదిరిస్తూ బయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు ఈ విషయపై సంబంధిత అధికారులు, పోలీస్ నిఘా వర్గాలు బ్యాంక్ అధికారులు దృష్టి సారించి ఇందులో భాగస్వాములైన వారిపై చట్టకిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

**తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు**



నేటిసాక్షి, రాయికల్ : చట్టం ముందు అందరూ సమానులేనని తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదని రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ 2021 సంవత్సరంలో రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలిక గర్భం దాల్చిన విషయంలో నిందితుడు అరవింద్ కు జగిత్యాల న్యాయమూర్తి 20 ఏళ్ల జైలు శిక్ష విధించారని తెలిపారు. దాంతో తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదని మ-రోసారి రుజువైందన్నారు. అప్పుడు ఈ ఘటన జరిగిన సందర్భంలో నాపై కొందరు ఈ విషయాన్ని ఆపాదించి సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేసి తనను మానసిక క్షోభకు గురిచేసారని తెలిపారు. అంతేకాకుండా పోలీసులు ఈ ఘటనకు కారణమైన అరవిందు్న అరెస్టు చేసి కేసు నమోదు చేసినప్పటికీ మళ్లీ కొందరు అసలు నిందితులు తప్పించుకున్నారని, అమాయకుడిని బలి చేశారని మళ్లీ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా కేసుల నుండి చట్టం నుండి తప్పించుకోరని ఈ ఘటనలో నిందితుని విషయంలో అదే రుజువు అయిందన్నారు.

## మోడల్ స్కూల్లో టీచర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నేటిసాక్షి, రాయికల్ : రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ తెలిపారు. ఈ స్కూల్లో టిజిటి పోస్టుల కోసం తెలుగు, హింధీ, ఆంగ్లం, సామాన్య, సాంఘీకశాస్త్రం, పిజిటి పోస్టుల కోసం తెలుగు, ఆంగ్లం, భౌతిక, రసాయనిక, వృక్ష, వాణిజ్య శాస్త్రల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. టిజిటి పోస్టులకు బిఇడి టిపిటి, హెచ్పిటి చదివి టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పిజి పూర్తై బిఇడి పూర్తి చేసిన అభ్యర్థులు ఈనెల11లోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రాణ ప్రతిష్ఠ



నేటి సాక్షి, బెజ్జంకి: బెజ్జంకి గ్రామంలో గౌడ కులదైవం అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ నూతన విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.ప్రత్యేక హోమం, అభిషేకాలు, ఆలంకార పూజలు నిర్వహించబడ్డాయి. పూజారులు శ్రీవత్సవ వెంకట్ వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నడిపించారు. భక్తి పరవశంలో గౌడ కులస్తులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం వేదిక వద్ద ఏర్పాటైన తీర్థప్రసాదాలను భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

## పేదోడి కల నెరవేర్చడమే లక్ష్యం



నేటి సాక్షి, బెజ్జంకి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్లను పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామములో శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి భూమి పూజ చేసి ముగ్గులు పోయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని వారి సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల ఐలయ్య, డైరెక్టర్ పులి సంతోష్, బైర సంతోష్, బోయినపల్లి శ్రీనివాసరావు, నాంపల్లి మహేష్, ఎనుముల ఓం ప్రకాష్, దుస్స సురేష్, పెద్ద పోశయ్య, పోలవేణి నందు, రేవోజి శ్రీనివాస్, నాంపల్లి సత్తి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు గన్నేరువరంలో పోచమ్మ బోనాలు

నేటిసాక్షి,గన్నేరువరం( బుర్ర అంజయ్య గౌడ్): గన్నేరువరం మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నేడు ఆదివారం రోజున పోచమ్మ బోనాలు 10 వ. తేదీన ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లమ్మ జాతరకు చుట్టుపక్క గ్రామాల, మండలాలు నుంచి వివిధ జిల్లాల నుండి కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని గౌడ సంఘం సభ్యులు తెలిపారు.